# మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, హైదరాబాద్

ప్రకటన సంఖ్య/ఇ/5607/2024

తేది: 04-03-2025

**మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 6, 7, 8 మరియు 9వ తరగతిలో 2025-26 విద్యా సంవత్సరానికి**

**ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ సీట్లకు ప్రవేశ ప్రకటన.**

1. మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న బిసి బాల, బాలికల పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికిగాను 6వ, 7వ, 8వ మరియు 9వ తరగతి (ఇంగ్లీషు మీడియం)లో ఖాళీ సీట్లలో ప్రవేశం కొరకు బిసి, ఎస్‌సి, ఎస్‌టి మరియు ఓ.సి/ఇబిసి లకు చెందిన తెలంగాణకు చెందిన విద్యార్థినీ విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాము. **తేది: 20-04-2025** ఆదివారము నాడు జరిగే ప్రవేశ పరీక్షలో కనబరచిన ప్రతిభ మరియు రిజర్వేషన్ ఆధారంగా విద్యార్థులు ఎంపిక చేయబడతారు. **2. జిల్లాల వారీగా, తరగతుల వారీగా, కేటగిరీల వారీగా ఖాళీల వివరాలను అనుబంధం-2లో చూడగలరు. 3. పాత జిల్లాల ప్రాతిపదికన ఏ కేటగిరీలో ఖాళీలు ఉన్నాయో, ఆ కేటగిరీకి సంబంధించిన వారే దరఖాస్తు చేసుకోగలరు. 4. ప్రవేశమునకు అర్హత:** a) 6వ తరగతిలో ప్రవేశము కోరు విద్యార్థులు సంబంధిత జిల్లాలోని ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2024-25 సం॥లో 5వ తరగతి చదివి ఉండాలి. b) 7వ తరగతిలో ప్రవేశము కోరు విద్యార్థులు సంబంధిత జిల్లాలోని ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2024-25 సం॥లో 6వ తరగతి చదివి ఉండాలి. c) 8వ తరగతిలో ప్రవేశము కోరు విద్యార్థులు సంబంధిత జిల్లాలోని ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2024-25 సం॥లో 7వ తరగతి చదివి ఉండాలి. d) 9వ తరగతిలో ప్రవేశము కోరు విద్యార్థులు సంబంధిత జిల్లాలోని ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2024-25 సం॥లో 8వ తరగతి చదివి ఉండాలి. e) విద్యార్థులు ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2023-24 మరియు 2024-25 విద్యా సంవత్సరములలో నిరవధికంగా విద్యను అభ్యసించి ఉండవలెను.

**వయస్సు:** ● 6వ తరగతికి: 31-08-2025 నాటికి 12 సంవత్సరాలకు మించకుండా, 10 సంవత్సరాలకు తగ్గకుండా ఉండాలి. ఎస్సి/ఎస్టిలకు 2 సంవత్సరాల మినహాయింపు కలదు. ● 7వ తరగతికి: 31-08-2025 నాటికి 13 సంవత్సరాలకు మించకుండా, 11 సంవత్సరాలకు తగ్గకుండా ఉండాలి. ఎస్సి/ఎస్టిలకు 2 సంవత్సరాల మినహాయింపు కలదు. ● 8వ తరగతికి: 31-08-2025 నాటికి 14 సంవత్సరాల మించకుండా, 12 సంవత్సరాలకు తగ్గకుండా ఉండాలి. ఎస్సి/ఎస్టిలకు 2 సంవత్సరాల మినహాయింపు కలదు. ● 9వ తరగతికి: 31-08-2025 నాటికి 15 సంవత్సరాలకు మించకుండా, 13 సంవత్సరాలకు తగ్గకుండా ఉండాలి. ఎస్సి/ఎస్టిలకు 2 సంవత్సరాలకు మినహాయింపు కలదు. 5. విద్యార్థుల తల్లిదండ్రుల/సంరక్షకుల సంవత్సర ఆదాయం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు రూ. 1,50,000/- మరియు పట్టణ ప్రాంత విద్యార్థులకు రూ. 2,00,000/-కు మించరాదు. దరఖాస్తు చేయడానికి ముందుగా పూర్తి వివరాలతో కూడిన సమాచార పత్రం (Prospectus) కొరకు **www.mjptbcwreis.telangana.gov.in or https://mjptbcadmissions.org** వెబ్‌సైట్‌ను చూడగలరు. 6. **దరఖాస్తు చేయు విధానం:** అభ్యర్థులు పై అర్హతలను పరిశీలించుకుని సంతృప్తి చెందిన తరువాత ఏదేని PAYMENT GATEWAY ద్వారా కానీ, ఆన్‌లైన్ ద్వారా కానీ రూ. 150/- చెల్లించి, **www.mjptbcwreis.telangana.gov.in or https://mjptbcadmissions.org** వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో తేది: **06-03-2025** నుండి **31-03-2025**లోగా దరఖాస్తు చేసుకోవాలి. 7. హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ **తేది: 15-04-2025.** పూర్తి వివరాల కొరకు ఏదైనా మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయం, హైదరాబాద్‌లో గల సంస్థ కార్యాలయంలో, కార్యాలయ పనివేళల్లో స్వయంగా కానీ లేదా ఈ క్రింది ఫోన్ నెంబరులో సంప్రదించగలరు. **040-23328266.**

మీ విశ్వాసంతో, సం/- బి. సైదులు, IFS., కార్యదర్శి,
మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల
సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, హైదరాబాద్

DIPR RO No.10859-PP/CL/Advt/1/2024-25, Dt.04-03-2025